హామీలిచ్చి అమలు చేయరా?

అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్వహిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

- సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి
- మానవహారంతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

నాగర్‌కర్నూల్, జనవరి 2 : సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన రోజురోజుకు ఉధృతమవుతోంది. సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్ కోసం చేపట్టిన నిరవధిక సమ్మె వినూత్న నిరసనలతో కొనసాగుతున్నది. గురువారం సమ్మె 24వ రోజుకు చేరుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో డిమాండ్లతో కూడిన ప్లకార్డులతో అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకొని మానవ హారం నిర్వహించారు. తమ హక్కులను, ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. 24 రోజులుగా సమ్మె కారణంగా ఎంఈవో, డీఈవో కార్యాలయాల్లో అడ్మినిస్ట్రేషన్ వ్యవస్థ పూర్తిగా స్తంభించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. హన్మకొండలోని ఏకశిలా పార్కులో దీక్ష సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని, తక్షణం పేస్కేల్ అమలు చేయాలని, రీఎంగేజ్ విధానం తొలగించి ఉద్యోగ భద్రత, ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు విష్ణు, శివలింగం, శ్రీనివాస్, కోశాధికారి సందీప్, లత, శైలజ, కవిత, పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

కొల్లాపూర్ రూరల్, జనవరి 2 : కొల్లాపూర్ రేంజర్ పరిధిలో ఉన్న మొల్లచింతలపల్లి, ఎర్రగట్టు, బొల్లారం, అంజనగిరి గ్రామాల్లో ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అటవీ చట్టం ప్రకారం అడవికి నిప్పుపెట్టడం నేరమన్నారు. అడవుల సంరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారులు ముజీబ్ ఘోరి, నీలేష్ బయ్యన్న , బీట్ ఆఫీసర్లు లక్ష్మయ్య, నవీన్, కిరణ్, నాగార్జున, మహేశ్, క్యాంప్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులు

ప్రారంభమైన ఖోఖో స్పెషల్ క్యాంప్

కల్వకుర్తిరూరల్, జనవరి 2 : కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ గ్రౌండ్స్‌లో గురువారం ఉమ్మడి పాలమూరు జిల్లా ఖోఖో జట్టుకు స్పెషల్ క్యాంప్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పీడీ నవీన్, సీనియర్ ఖోఖో క్రీడాకారులు స్కైలాబ్ రాజు హాజరై క్యాంప్ ప్రారంభించారు. ప్రతి క్రీడాకారుడు రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులు తమ సత్తాను చాటాలన్నారు. కార్యక్రమంలో పీడీలు పురేందర్, ప్రకాశ్, మోహన్‌లాల్, రమేశ్, శ్రీనివాసులు, ఆనంద్, శ్రీశైలం, సైదులు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఖోఖో క్రీడాకారులతో పీడీలు

పేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 2 : పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం మండల ఏరియా కార్యదర్శి రామయ్య అన్నారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్‌సలాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్లు ఇస్తామని ప్రకటించారని, అందుకు అనుగుణంగా అర్హులకు అందించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అశోక్, మధు, సుల్తాన్ తదితరులు ఉన్నారు.

మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైశ్య సంఘం సభ్యులు

అచ్చంపేట టౌన్, జనవరి 2 : అచ్చంపేట ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్‌ను పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కన్యకాపరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, సంఘం సభ్యులు చంద్రకుమార్, కర్ణస్వామి, విజయ్‌కుమార్, భాస్కర్, నరేశ్, విజయ్‌కుమార్, శ్రీధర్, సాయిరాం, శంకర్, రమేశ్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

తిమ్మాజిపేట, జనవరి 2 : యుటీఎఫ్ నూతన సంవత్సర క్యాలండర్‌ను గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ఎంఈవో సత్యనారాయణశెట్టి, యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు క్యాలండర్‌ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు నసీర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో వసతిగృహం

శిథిలావస్థలో బీసీ సంక్షేమ బాలుర వసతి గృహం

కొల్లాపూర్ రూరల్, జనవరి 2 : కొల్లాపూర్‌లోని సాంఘిక సంక్షేమ బీసీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరుకున్నది. హాస్టల్ భవనం గదులు, కప్పు, దెబ్బతిని శిథిలావస్థకు చేరడంతో అద్దె భవనంలో కొనసాగుతున్నది. అరకొర వసతులు, మంచి నీటి కొరతతో విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై మంత్రి జూపల్లి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మంత్రి జూపల్లి తో పాటు అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

- సివిల్ సప్లయ్ గోదాంల ఎదుట కార్మికుల నిరసన
- మద్దతు తెలిపిన ప్రజా సంఘాల నాయకులు

బిజినేపల్లి స్టాక్ పాయింట్ వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

అచ్చంపేట రూరల్, జనవరి 2 : సివిల్ సప్లయ్ గోదాం హమాలీల సమస్యలను పరిష్కరించాలని కార్మికులు గోదాం ఎదుట నిరవధిక సమ్మె బాట పట్టారు. వీరికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేశ్ మద్దతు తెలిపి మాట్లాడారు. 2024 జనవరి ప్రకారం కొత్త జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లోడింగ్, అన్ లోడింగ్ చార్జీలు పెంచాన్నారు. సివిల్ సప్లయ్ కార్మికులు జంగయ్య, చంద్రయ్య, బక్కయ్య, తిరుపతయ్య, రాము, నిర్మల, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల మద్దతు..

కల్వకుర్తి రూరల్, జనవరి 2 : అక్టోబర్ నెలలో సివిల్ సప్లయ్ హమాలీలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం జీవోను విడుదల చేసి పెరిగిన రేట్ల ప్రకారం ఏరియర్స్ ఇవ్వాలని ఆయా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని సివిల్ సప్లయ్ గోదాం వద్ద హమాలీల నిరసన చేపట్టారు. హమాలీల చేపట్టిన నిరసన కార్యక్రమానికి సీపీఎం, కేవీపీఎస్ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, బాల్ రెడ్డి పరశురాములు, హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బాలయ్య, జంగయ్య, యాదయ్య, పర్వతాలు, కృష్ణ, నరేశ్, మల్లేశ్, చంద్రయ్య పాల్గొన్నారు.

కూలీరేట్ల ఒప్పందాన్ని అమలు చేయాలి..

బిజినేపల్లి, జనవరి 2 : సివిల్ సప్లయ్ హమాలీలు ఎగుమతి, దిగుబడి రేట్ల ప్రకారం జీవో విడుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా ఏరియర్స్ చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాం వద్ద సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. 2024-25 నూతన ధరల ఒప్పందాన్ని కోరుతూ హమాలీల కార్మిక సంఘాలు ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించడంతో నూతన రేట్లు, ఇతర సమస్యలు పరిష్కరించడానికి 10 నెలల తర్వాత అని చెప్పడం జరిగిందని, కానీ నేటికీ అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, శంకరయ్య,సాయిలు తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో నిరసన చేస్తున్న హమాలీలు

నిరవధిక సమ్మె చేస్తున్న సివిల్ సప్లయ్ కార్మికులు

ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు షెడ్యూల్ విడుదల

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 2 : తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో చదివే అభ్యర్థులకు ఏప్రిల్, మే నెలలో రాసే పరీక్షల కోసం జనవరి 9 నుంచి 22వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుందని జిల్లా విద్యా శాఖ అధికారి రమేశ్‌కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. రూ.25 ఆలస్య రుసుముతో ఈనెల 29వరకు, రూ.50 ఆలస్య రుసుముతో ఫిబ్రవరి 3వరకు ఫీజు చెల్లించవచ్చునన్నారు. ఫిబ్రవరి 6వరకు హాల్ టికెట్లను జారీ చేయనున్నట్లు డీఈవో తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శివకుమార్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

గ్రంథాలయానికి కపిలవాయి పేరు పెట్టాలి

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 2 : జిల్లా గ్రంథాలయ భవనానికి ప్రముఖ కవి కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు వెన్నెల సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అకాడమీ అధ్యక్షుడు దినకర్, కార్యదర్శి మోహన్, సామాజిక కవి కాశన్న, లింగమూర్తి మనుమడు కపిలవాయి ఆనందవర్ధన్, బండి బంగారయ్య ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

సమరభేరి పోస్టర్ విడుదల

కల్వకుర్తి రూరల్, జనవరి 2 : కల్వకుర్తి పట్టణంలోని సావిత్రిబాయి పూలే ఒకేషనల్ కళాశాలలో బీసీ విద్యార్థుల సమర భేరి పోస్టర్‌ను బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 8న కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే విద్యార్థి సమర భేరిని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, భానుచందర్, శివప్రసాద్ విక్రమ్, జాగృతి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గణేశ్ పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

లింగాల, జనవరి 2 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో బినామీ మస్టర్లకు తావు లేదని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయులు మాట్లాడుతూ కూలీలు పనులు చేసే సమయంలో కావాల్సిన సదుపాయాలను కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీవో చంద్రశేఖర్, ఈసీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

వంగూరు, జనవరి 2 : మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన తిరుపతమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందింది. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కు ఆమె దరఖాస్తు చేసుకోగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగు భిక్షి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.28,500 చెక్కును యూటీఎఫ్ నేతలు చిన్నయ్య, లింగమయ్య, గోవర్ధన్‌లు గురువారం బాధితురాలికి అందజేశారు.

ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీలు

పెద్దకొత్తపల్లి, జనవరి 2 : మండల కేంద్రంలో గురువారం ఏడీఏ వాసు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని రికార్డులను పరిశీలించారు. నాణ్యత లేని ఎరువులను, విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రత్యామ్నాయ ఎరువులపై రైతులకు అవగాహన

లింగాల, జనవరి 2 : మండలంలోని అంబట్‌పల్లి, సూరాపూల్ రైతువేదికలో గురువారం వ్యవసాయాధికారులు డీఏపీ ఎరువుకు ప్రత్యామ్నాయంగా ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈవోలు శివానంద్, భరత్‌కుమార్ మాట్లాడుతూ రైతులు ప్రతి యేటా రసాయనిక ఎరువులు వాడకం వల్ల పంటల దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. సూటి ఎరువులైన యూరియ, సూపర్ ఫాస్ఫేట్, మ్యూరేజ్ ఆఫ్ పొటాష్ ఎరువులు వేసుకుంటే భూమిలో సారం పెరుగుతుందన్నారు. 24కిలోల భాస్వరం, 16కిలోల పొటాషియం అవసరం ఉంటుందన్నారు.

ఫ్లెక్సీలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

అమ్రాబాద్ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల జనరల్ సెక్రటరీ మల్లేశ్

అమ్రాబాద్, జనవరి 2 : బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను చింపిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల జనరల్ సెక్రటరీ మల్లేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను తెలుపుతూ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ తరపున నాయకులు ఏర్పాటు చేసిన ఒకే ఒక్క ఫ్లెక్సీని చింపేయడం హీనమైన చర్యన్నారు. బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నడుచుకున్నామని, ప్రతి ఒక్కరి అభిప్రాయాలను గౌరవించాలా అండ్ ఆర్డర్ సమస్యలు రానీయ తేదన్నారు. ఫ్లెక్సీలను చింపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ధర్మయ్య, భారతి, రాంచంద్రయ్య, జగన్, పురుషోత్తం, నాజర్, శివ, నిరంజన్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్

చారకొండ, జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న మొబైల్ యాప్‌లో వివరాల నమోదు పంచాయతీ కార్యదర్శులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలనలో ఇండ్ల కోసం 7, 284 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటి వరకు 6, 500 పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇండ్ల సర్వేను హౌసింగ్ డీఈ హరికృష్ణ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

తాడూరు, జనవరి 2 : ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అంగన్‌వాడీల్లో చిన్నారులపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో బ్రహ్మచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించి విద్యార్థుల ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం గుంతకోడూరు, మేడిపూర్ గ్రామాల్లో నర్సరీలను పరిశీలించడం తోపాటు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- డీఈవో రమేశ్‌కుమార్

వెల్దండ : మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 2 : పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను డీఈవో రమేశ్‌కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటకాలను తనిఖీ చేసి స్టోర్ రూం, డార్మెటరీ హాల్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.

ఉత్తీర్ణత తగ్గితే చర్యలు..

వెల్దండ, జనవరి 2 : ప్రణాళికలు రూపొందించుకొని విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధన చేయాలని పదో తరగతి, ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం తగ్గితే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలను డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రుడు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

లింగాల, జనవరి 2 : నర్సరీల నిర్వహణపై నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని అవుసలికుంట శివారులో సాగు చేసిన నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయులు మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పథకంలో నర్సరీల నిర్వహణ చేపట్టినట్లు తెలిపారు. వచ్చే ఏడాది మొక్కలు నాటే సమయంలో ఏపుగా పెంచేలా కృషి చేయాలన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

వృద్ధురాలికి చికిత్స చేస్తున్న వైద్యులు

కొల్లాపూర్ రూరల్, జనవరి 2 : పట్టణంలోని రాజాగారి బంగ్లా ఎదుట గురువారం ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటనలో వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం.. రాజాగారి బంగ్లా ఎదుట కొల్లాపూర్‌కు చెందిన మల్లమ్మ రోడ్డు దాటుతుండగా, ఆర్టీసీ బస్సు కాలుపై నుంచి వెళ్లడంతో నుజ్జునుజ్జయ్యింది. స్థానికులు వెంటనే అదే బస్సులో ప్రభుత్వ సివిల్ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం జిల్లా దవాఖానకు తరలించారు.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, జనవరి 2 : సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్‌కు వివిధ శాఖల ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

7 నుంచి సదరం క్యాంపులు

నాగర్‌కర్నూల్, జనవరి 2 : ఈనెల 7వ తేదీ నుంచి జిల్లా కేంద్రంలో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి చిన్న ఓబులేసు తెలిపారు. క్యాంపునకు హాజరయ్యే దివ్యాంగులు ఈనెల 3వ తేదన ఉదయం 10:45 గంటలకు సమీపంలోని మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. శారీరక దివ్యాంగులకు 7, 21, 27 తేదీల్లో, వినికిడి లోపం గల వారికి 20, 2 తేదీల్లో, కంటి చూపు లోపం గలవారికి 9, 27 తేదీల్లో, మానసిక దివ్యాంగులకు ఈనెల 8, 16 తేదీల్లో ఉదయం 10గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో క్యాంపు ప్రారంభమవుతుందన్నారు. స్లాట్ బుక్ చేసుకున్న వారు అన్ని సర్టిఫికెట్లను జిరాక్స్‌లతో క్యాంపుకు హాజరు కావాలని సూచించారు.

మేము మారుతున్నాం.. మీరూ మారాల్సిందే..

- బ్యాంక్ అధికారులకు ఎంపీ మల్లురవి వార్నింగ్
- వెల్దండలో బ్యాంకుల తనిఖీ

వెల్దండ, జనవరి 2 : సీఎం మారుతుండు, మేము మారుతున్నాం, మీరు కూడా మారాల్సిందే అని బ్యాంక్ అధికారులను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవి వార్నింగ్ ఇచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్బీఐ, సింగిల్‌విండో బ్యాంకులను ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి తనిఖీ చేసి బ్యాంక్ అధికారులతో మాట్లాడారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎందుకుకావడం లేదని ప్రశ్నించారు. రుణమాఫీ కాని వారి లిస్ట్ వెంటనే ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలను పరిశీలించారు. కార్యక్రమంలో పీసీబీ మెంబర్ బాలాజీసింగ్, నాయకులు భూపతిరెడ్డి, వెంకటయ్య, సంజీవ్‌కుమార్, రషీద్, పర్వత్‌రెడ్డి, మోతీలాల్, శ్రీను యాదవ్, మట్టభరత్, పుల్లయ్య, శేఖర్, హమీద్, మార్కెట్ డైరెక్టర్ కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

అచ్చంపేట రూరల్, జనవరి 2 : అచ్చంపేటలో అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దేశ్యానాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా వద్ద రూ.50కోట్ల విలువైన ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 293 లో 4ఎకరాల 32 కుంటల భూమి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం వరకు ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉండగా, నేడు 16మంది పేరుపై పట్టా దాఖలా పాసు పుస్తకాల్లో నమోదైందన్నారు. భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలు, జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు కేటాయించాలని కోరారు. అదేవిధంగా ఎంబీ చర్చికి సంబంధించిన ఎకరా 32గుంటల భూమిని కొందరు అమ్ముకున్నారని, విచారణ చేసి చర్యలు తీసుకోవాలని నిర్వాహకులు కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ, జనవరి 2 : మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన మధుకర్ రెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.34వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం బాధితుడికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. అలాగే మండలంలోని బుధార్ సేవా ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.5లక్షలు, సీసీ, మరుగు దొడ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీసీబీ మెంబర్ బాలాజీసింగ్, నాయకులు భూపతిరెడ్డి, వెంకటయ్య, సంజీవ్‌కుమార్, శ్రీను యాదవ్, భరత్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

కోడేరు, జనవరి 2 : ప్రజాపాలనలో దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చూపడం లేదనే సాకుతో లబ్ధిదారులకు అన్యాయం చేస్తే సహించబోమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిన్నర్సింహ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో భాగంగా అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో భాగంగా గ్రామాల్లో సర్వే నిర్వహిస్తుండగా, మళ్లీ వివరాలు సరిగా లేవంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు కాలేదన్న సాకుతో లబ్ధిదారులకు అన్యాయం చేస్తే సహించేది లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులందరికీ ఇందిరమ